మత్స్యకారులకు ఉపకరణాల పంపిణీ

విశాలాంధ్ర - విజయనగరం : ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద, మత్స్యకారులకు ద్విచక్ర వాహనాలను, ఐస్ బాక్సులను, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారయణ పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఈ కార్యక్రమం జరిగింది. ఆర్థిక సంవత్సరాలు 2020-21, 2021-22కు సంబంధించి ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఈ ఉపకరణాలను పంపిణీ చేశారు. మొత్తం 31 మందికి ద్విచక్ర వాహనాలను అందజేశారు. సాధారణ వ్యక్తులకు 40 శాతం, మహిళలు, ఎస్సి, ఎస్టిలకు 60 శాతం రాయితీపై వీటిని అందించారు. సుమారు రూ.23,25,000 విలువైన 31 యూనిట్లకు గానూ, రూ.11,25,000 ను ప్రభుత్వం సబ్సిడీగా విడుదల చేయగా, మిగిలిన రూ.12,00,000 ను లబ్ధిదారులు తమ వాటాగా చెల్లించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, జిల్లా మత్స్యశాఖ డిప్యుటీ డైరెక్టర్ ఎన్.నిర్మలాకుమారి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించిన యువకులకు ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : క్రీడల్లో రాణించిన యువకులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. ఎస్.కోట స్పార్టాన్ బాడ్మింటన్ అకాడమీ ఇండోర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నియోజకవర్గస్థాయి అండర్ 14, 17 బాల బాలికల బ్యాడ్మింటన్ సెలక్షన్స్‌ని ఎమ్మెల్సీ, జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుకూరి రఘురాజు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో బాగా రాణించి మన ఎస్.కోట నియోజక వర్గానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎల్వి రమణ, డాక్టర్ ఎస్.వి.సత్యశేఖర్, స్పార్టాన్ బ్యాడ్మింటన్ అకాడమీకి చెందిన విజయరామరాజు, ప్రసాద్, డివి సూర్యనారాయణ, స్నేహ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి మంథా సుబ్బారావు, వ్యాయామ ఉపాధ్యాయులు పొట్నూరు శ్రీరాములు, ధర్మవరం జగదీష్, జి.శ్రీనివాసరావు, విజయశాంతి తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులను ఆదుకోవాలి : కరణం శివరామకృష్ణ

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరం జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఆక్రమణ తొలగింపులో ఉపాధి కోల్పోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని గజపతినగరం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ డిమాండ్ చేశారు. దుకాణాలను తొలగించిన ప్రాంతాన్ని మంగళవారం శివరామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన చిరు వ్యాపారస్తులతో కొద్దిసేపు మాట్లాడారు విస్తరణలో తప్పుడు కొలతలు వేశారని కొందరికి న్యాయం మరికొందరికి అన్యాయం జరిగిందన్నారు. రోడ్డున పడిన చిరు వ్యాపారులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లంక చిన్నమనాయుడు లంక సత్యనారాయణ మిత్తి రెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యవసాయ క్షేత్రాలపై అవగాహన

విశాలాంధ్ర - బొండపల్లి : మండలంలోని బిల్లలవలస గ్రామంలో తగరపువలస లో గల ఇంటర్నేషనల్ 9వ తరగతి విద్యార్థులు మంగళవారం తోటను సందర్శించారు. వివిధ రకాల పంటలు, పురుగు మందులు యాజమాన్యం ఇతర పద్ధతులను సుస్థిర వ్యవసాయం మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా స్థాయి అధికారి ప్రకాష్ ఏపీసీఎన్ఎఫ్ సుందర్ మండల వ్యవసాయ అధికారులు మల్లికార్జున రావు సిహెచ్ ధనలక్ష్మిలు మాట్లాడుతూ ఎరువుల వినియోగం వల్ల ప్రకృతిలో వస్తున్న మార్పులను వివరించారు. ప్రస్తుతం దేశానికి కావలసింది మంచి నాణ్యతతో కూడిన దిగుబడిని తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ వివిధ పూల తోటలు పండ్ల తోటలు జిగురు పోసిన అట్టల గూర్చి వివరించారు. అదే విధంగా ద్రవ జీవ అమృతం తయారి పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ నాయకులు వినయ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఎఫ్.ఐ. నూతన మండల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - కొత్తవలస : మండల ఎస్.ఎఫ్.ఐ. నూతన కమిటీని ఎన్నుకున్నట్లు జిల్లా సహాయ కార్యదర్శి హర్ష తెలిపారు. మండల నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా గణేష్, నాయుడు, ఉపాధ్యక్షుడుగ శ్రావణ్, మహిళా కన్వీనర్‌గా మహేశ్వరి ఎంపికైనట్లు తెలిపారు. మండల మహాసభల సందర్భంగా స్థానిక వాగ్దేవి కళాశాల నుంచి జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ప్రగతి కళాశాలలో 500 మంది, విద్యార్థులతో సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. స్థానిక సమస్యలపై ఎస్.ఎఫ్.ఐ. పోరుబాట కొనసాగిస్తుందని అన్నారు.

స్త్రీనిధి, ముద్రా నిధులతో ఏర్పాటైన తయారీ యూనిట్ల ప్రారంభం

విశాలాంధ్ర - విజయనగరం /రాజాం /రామభద్రపురం : సెర్ప్ సీఈవో ఎండీ ఇంతియాజ్ మంగళవారం జిల్లాలో పర్యటించారు. పీఎంఈజీపీ, స్త్రీ నిధి, ముద్రా తదితర నిధుల సాయంతో ఏర్పాటు స్వయం ఉపాధి యూనిట్లను ప్రారంభించారు. విజయనగరం, రామభద్రపురం, రాజాం ప్రాంతాల్లో పలు స్వయం ఉపాధి యూనిట్ కేంద్రాలను సందర్శించి స్థితి గతులను తెలుసుకున్నారు. యూనిట్ నిర్వాహకులు, లబ్ధిదారులతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందుతున్న ఆర్థిక సాయం గురించి జిల్లా అధికారులు అందిస్తున్న సహాయ సహకారాల గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆయన ముందుగా విజయనగరం పట్టణ పరిధిలోని సారిక గ్రామంలో పీఎంఈజీపీ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన ఎంబ్రాయిడరీ యూనిట్‌ను లాంఛనంగా ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చారు. వివిధ పథకాల ఆర్థిక సాయంతో గొట్లాంలో ఏర్పాటు చేసిన జ్యూయలరీ బాక్సుల తయారీ, కుట్టు మిషన్ల, పేపర్ ప్లేట్ల తయారీ యూనిట్లను పరిశీలించారు. తద్వారా ఉపాధి పొందుతున్న లబ్ధిదారులతో ఆయన కాసేపు మాట్లాడారు. కార్యక్రమాల్లో విజయనగరం, పార్వతీపురం డీఆర్డీఏ పీడీలు కల్యాణ్ చక్రవర్తి, కిరణ్ కుమార్, ఏపీడీ సావిత్రి, ఏజీఎం ఉమామహేశ్వరరావు, డీపీఎంలు జయశ్రీ, రవి, సెర్ప్ చేయూత విభాగం ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసరెడ్డి, స్థానిక ఏసీలు బంగారమ్మ, విజయలక్ష్మి, ఏపీవోలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

పైడితల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

విశాలాంధ్ర - విజయనగరంటౌన్ : భక్త జనభాంధవి, భక్తుల కొంగు బంగారం, విజయనగరం ప్రజల ఆరాధ్య దేవత శ్రీ పైడితల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని నగర మేయర్ శ్రీమతి వెంపడాపు విజయలక్ష్మి, నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి లు అభిలషించారు. మంగళవారం శ్రీపైడి తల్లమ్మ వారి దేవస్థానం పాలకమండలి, అధికారుల నిర్వహణలో జరిగిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని వీరు ప్రారం భించారు. ఆలయానికి చేరుకోగానే ఆలయ నిర్వాహకులు, అధికారులు వీరికి సాగర స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య వీరు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వేద ఆశీర్వచనం తరువాత ఆలయ అధికారులు వీరికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం వీరి చేతుల మీదుగా అన్న ప్రసాద కార్యక్రమాన్ని వీరు ప్రారంభించారు. సిరి మాను సంబరం, ఉయ్యాల కంబాల ఉత్సవం తరువాత, గత 20 సంవత్సరాల నుంచి భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. అమ్మవారి ప్రసాదాన్ని భక్తులు ఎంతో పవిత్రంగా భావించి తీసుకోవడం ఈ సంవత్సరం అన్నప్రసాద కార్యక్రమాన్ని పదివేల మందికి పైగా భక్తులు స్వీకరించడం అమ్మవారి ఉత్సవాలను, అన్నప్రసాద కార్యక్రమాన్ని అధికారులు, విజయవంతం చేయడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతి దేవి, ఆలయ కార్య నిర్వహణ అధికారి కిషోర్ కుమార్, దేవస్థానం పాలకమండలి సభ్యులు పతివాడ వెంకటరావు, వెత్స శ్రీను, తాడి సురేష్, అచ్చిరెడ్డి, శ్రీమతి చిల్లా పుష్ప, శ్రీమతి నక్క జ్యోతి, శ్రీమతి గాదం ఉమా, శ్రీమతి బలివాడ పార్వతి, శ్రీమతి రామ్ సింగ్ సూరమ్మ, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

జూట్‌మిల్ భూములపై సమగ్ర విచారణ చేపట్టాలి : సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణంలో ఉన్న శ్రీ లక్ష్మీశ్రీనివాస జూట్ మిల్ సంబంధించిన భూముల్లో సుమారు రెండున్నర ఎకరాలు ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని దీనిపై సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో పలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని దీనిపై స్పందించిన రెవెన్యూ యంత్రాంగానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తరపున అభినందనలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఓమ్మి రమణ మాట్లాడుతూ శ్రీలక్ష్మీ శ్రీనివాస జూట్‌మిల్ సంబంధించిన భూములలో ప్రభుత్వ భూమి సుమారు రెండున్నర ఎకరాలు ఉంటే అందులో రెవెన్యూ అధికారులు తూతూ మంత్రంగా సర్వే చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. సర్వేనెంబర్ 68/1 నెంబర్ గల భూమి ప్రభుత్వ భూమి అని ఎలా గుర్తించారో. 67/1 నుండి 67/8 వరకు సర్వే నెంబర్లలో ఆనుకుని ఉన్న భూములు పై సమగ్ర సర్వే జరపాలని, అలాగే 22ఏలో జ్యూట్ మిల్లుకి చెందిన భూమి ఎంత ఉందో అధికారులు గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, సీపీఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్, వై.బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ పద్ధతులతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర - రామభద్రపురం : గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్కరూ సేంద్రియ పద్ధతుల ద్వారా వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు అని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి ఇంతియాజ్ అన్నారు. మంగళవారం మండలంలోని మిర్తి వలస గ్రామంలో సేంద్రియ పంటలు పండించే రైతులతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. రైతులందరూ పాతకాలం పద్ధతిలో రసాయనిక పదార్థాల ద్వారా ఎరువులు తయారు చేసుకుని పంటల్లో వేసుకుంటే భూములలో సారవంతం పెరిగి అధిక దిగుబడులు వస్తాయని తద్వారా తక్కువ సమయంలో ఎక్కువ పండించి మంచి లాభాలు అర్జించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామమణి, తాసిల్దార్ గణపతి రావు, వైయస్సార్ క్రాంతి పథకం ఏపీఎం వెంకట్రమణ, తారాపురం ఎంపీటీసీ బెవర సునీత రొంపిల్లి సచివాలయం కార్యదర్శి లక్ష్మణరావు రైతులు పాల్గొన్నారు.

నాగవంశీయులను బీసీఏలో చేర్చాలి

విశాలాంధ్ర - నెల్లిమర్ల : నాగవంశీయులను బిసిడి నుంచి బిసిఎకు మార్చాలని ఏపీ నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు కోరారు. విజయవాడలో 56 బీసీ కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లకు మంగళ వారం సమావేశం నిర్వహించారు. నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు బీసీ సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ విజయలక్ష్మికి వినతిపత్రం అందించారు.

గ్రామాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వండి

విశాలాంధ్ర - డెంకాడ : మండలంలోని ఆకులపేట డి తాళ్లవలస పంచాయతీ పరిధిలో గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని మంగళవారం ఎంపీడీవో డిడి స్వరూపరాణి పరిశీలించారు. అనంతరం కార్యదర్శులతో గ్రామాల్లో పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో పరిశుభ్రత పూర్తిస్థాయిలో లేనందున కార్యదర్శులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఇంకా గ్రామంలో తడి పొడి చెత్తలను పూర్తిస్థాయిలో వేరు వేరుగా చేసి చెత్త నుండి సంపదను ఎక్కువ వచ్చేటట్లుగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకులపేట సర్పంచ్ సువాడ రమేష్ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

క్రీడాకారుడు క్రీడలలో రాణించి గుర్తింపు తెచ్చుకోవాలి

విశాలాంధ్ర - వేపాడ/కొత్తవలస : సీఎం కప్ ప్రైజ్ మనీ టోర్నమెంట్లో ప్రతి క్రీడాకారుడు రాణించి జిల్లాకు, నియోజకవర్గానికి మంచి గుర్తింపు తీసుకురావాలని శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. కొత్తవలస మండలంలోని ప్రగతి డిఫెన్స్ అకాడమీలో సీఎం కప్ ప్రైజ్ మనీ టోర్నమెంట్ కోసం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన క్రీడాకారులు ఎంపికలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించిన నాడే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సహిస్తుందని తెలిపారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీలలో అందరూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, ప్రగతి డిఫెన్స్ అకాడమీ సభ్యులు శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

దువ్వాం గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర - గరివిడి : మండలం లో దువ్వం గ్రామం లో మహాలక్ష్మి మినరల్స్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఆర్ఓ గణపతి రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దువ్వామ్, కోడూరు, దేవాడ గ్రామాల ప్రజలు హాజరయ్యారు. ముఖ్యంగా దువ్వమ్ గ్రామానికి సమీపంగా ఉండడంతో ఆయా గ్రామం ప్రజలంతా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇక్కడ ఇప్పటికే పలు పరిశ్రమలో ఉండడం వలన దుమ్ము ధూళితో పాటు వాతావరణ కాలుష్యం ఏర్పడి, చాలామంది ప్రజలు అనారోగ్య సమస్యలు బారిన పడుతున్నారని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన యాజమాన్యం వారు ఇబ్బందులకు, రోడ్లకు ఇరువైపులా గ్రీన్ మేషను ఏర్పాటు చేస్తామని, చెట్లను దగ్గరగా పెంచుతామని గ్రామానికి అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని యాజమాన్యం తెలిపింది. అంతకుముందు జనసేన పార్టీ నాయకులు జమ్ము ఆదినారాయణ మైనింగ్ సమస్యపై మాట్లాడుతూ, వాటి వలన కలిగే ఇబ్బందులను, అవసరాలను కూడా ఆ సమావేశంలో ప్రస్తావించారు. ఆ ప్రస్థానంలో భాగంగా వైఎస్ఆర్సిపి పథకాలను విమర్శించడంతో అక్కడ ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు అంతా ఒక్కసారిగా ఆయన మీదకు దూసుకు వెళ్లారు. దీంతో పోలీసులు వారిరువుని మాటలు యుద్ధం వరకే నిలిపివేశారు. తీవ్ర వాగ్వాదంకి అవసరం లేకుండా అక్కడ నుంచి ఆదినారాయణ ను పోలీసులు సహకారంతో పంపించారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ అధికారి సుదర్శన్, తహసీల్దార్ తాడ్డి గోవిందు, గరివిడి మండల జడ్పిటిసి సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, ఎంపీపీ భర్త మీసాల విశ్వేశ్వరరావు, మహాలక్ష్మి కంపెనీ ప్రతినిధి భరత్ రెడ్డి, ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, రెవిన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

జీఓ ప్రకారం జీతాలు చెల్లించకపోతే పోరాటం ఉధృతం : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - బెలగాం : ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న బడుగు, బలహీన వర్గాలకు చెందిన కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులకు, సెక్యూరిటీ గార్డులకు, పెస్ట్ కంట్రోల్ వర్కర్లకు వేతనాలు పెంచుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం జీవోలు ఇచ్చినా జీతాలు పెంచకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఏపీ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూదోట ప్రకాష్, ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న దశాలవారీ పోరాటాల్లో భాగంగా మంగళవారం ఉదయం పార్వతీపురం మన్యం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఒక గంట పాటు పనులు నిలుపుదల చేసి నిరసన ధర్నా నిర్వహించారు. యూనియన్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు మజ్జి చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వర్కర్లతో పూదోట ప్రకాష్, బుగత అశోక్‌లు మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ, పి.హెచ్.సి, సి.హెచ్.సి, ఏరియా ఆసుపత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ పారిశుద్ధ్య, పెస్ట్ కంట్రోల్ వర్కర్లకు ప్రభుత్వం జారీ చేసిన 549 జీవో ప్రకారం కాంట్రాక్ట్ వర్కర్లకు 16వేలు, సెక్యూరిటీ గార్డులకు జీఓ నెం. 43 ప్రకారం జోన్ 1 వారికి రూ.11,912, జోన్ 2 వారికి రూ.11,162, జోన్ 3 వారికి రూ.10,912 జీతాలు ప్రకటించి ప్రభుత్వం ఒక ప్రైవేటు కాంట్రాక్టరు చేతిలో పెట్టడం దారుణమన్నారు. కాంట్రాక్టరు చేతిలోకి వెళ్లిన తర్వాత పెరిగిన వేతనాలు ఇవ్వకుండా ప్రతి నెలా సక్రమంగా జీతాలు చెల్లించకపోవడం వలన నేడు ప్రభుత్వాలు పెంచుతున్న ధరల భారాలను తట్టుకోలేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కాంట్రాక్టరు మారిన తర్వాత 17 మాసాలు నుంచి పిఎఫ్ ఎంత జమ అవుతుందో, ఈఎస్ఐ ఎంత కటింగ్ చేస్తున్నారో ఇంతవరకు పే స్లిప్పులు ద్వారా తెలియజేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ఆసుపత్రిలో సరిపడా వర్కర్లను నియ మించకుండా కాంట్రాక్టరు వర్కర్లతో వెట్టిచాకిరీ చేయించుకుంటూ వారికి జీతాలు మాత్రం సరిగ్గా ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్లనందరినీ అప్కాస్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అలజంగి కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి సింహాద్రి దుర్గారావు, సుధీర్, ఎరుకలమ్మ, తౌడమ్మ, సత్యవతి, విజయమ్మ, రూప, సావిత్రి, రమ, బాలకృష్ణ తదితర వర్కర్లు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

డిసెంబర్ 1 నుండి టీడీపీ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ'

విశాలాంధ్ర - పార్వతీ పురం రూరల్ : డిసెంబర్ 1 నుండి తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇదేం ఖర్మ కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బొబ్బిలి చిరంజీవులు అన్నారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇదేం ఖర్మ కరపత్రాలను విడుదల చేశారు అనంతరం జగదీష్ చిరంజీవులు విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అందరూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు. పరిపాలనలో అంత ప్రజా వ్యతిరేక విధానాల్ని అవలంబిస్తున్నారని తెలిపారు. వైసీపీని ప్రజాక్షేత్రంలో ఎండగట్టడం జరుగుతుందని అన్నారు. వైసిపి ఈ మూడున్నర సంవత్సరాల్లో అంత కక్షపూరితమైన పరిపాలన తప్ప అభివృద్ధి సాధించలేదని అన్నారు. ఇదంతా ప్రజల ఇదేం ఖర్మ అనే భావమును వివరించడం జరుగుతుందని తెలిపారు. దీనికోసం కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు కుటుంబ సభ్యులకు బుధవారం పార్వతీపురంలోని లైన్స్ కళ్యాణ మండపంలో ఇదేంఖర్మ కార్యక్రమం పై అవగాహన సదస్సును కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్వతిపురం, పట్టణ మండల, సీతానగరం మండల టిడిపి అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, డి.మోహన్‌రావు, కొల్లి , పట్టణ మాజీ అధ్యక్షులు కోలా వెంకట్రావు, 21 వ వార్డు కౌన్సిలర్ బడే గౌరు నాయుడు, పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎస్ భాస్కరరావు, 16వ వార్డు టిడిపి నాయకుల్ను బి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు, వృద్ధులకు దుప్పట్లు వితరణ



విశాలాంధ్ర - పార్వతీపురం : మన్యం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ ఛైర్మన్ డా.మంచి పల్లి శ్రీరాములు, సభ్యులు బోటు రామకృష్ణ, తాడి రమేష్ ఆధ్వర్యంలో కొమరాడమండలంలోని బట్టిమగువలస గిరిజన గ్రామంలో నివసిస్తున్న వృద్ధులకు, మహిళలకు, చిన్నారులకు చీరలు, దుప్పట్లు, స్వెటర్సు మరియు రెడీమేడ్ దుస్తులును పంపిణి చేశారు. జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ మంచుపల్లి శ్రీరాములు మాట్లాడుతూ పేదలకు గిరిజనలకు ఇండియన్ రెడ్ క్రాస్ ఎప్పుడు సహాయ సహకారములు అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

డోకిశీల పీహెచ్సీ వైద్యులను ప్రశంసించిన కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మండలంలోని డోకిశీల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్య లు డాక్టర్ నవీన్. డాక్టర్ ఐశ్వర్యాలను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రశంసించి దుస్సాల్వాలతో ఘనంగా సత్క రించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంం పరిధిలోని తాళ్లబురిడీ, ములగ గ్రామాల్లో హెటల్త్ వెల్ సెంటర్స్ లలో నిర్వహించి కుటుంబ డాక్టర్ విధానంలో మంచి విశేష సేవలను అందించారు . ఫ్యామిలీ డాక్టర్ విధానంలో ప్రతిభ కనబరిచిన వైద్యాధికారులకు ఫ్యామిలీ డాక్టర్ విధానం ప్రారంభమై నెల పూర్తైన సందర్భంగా రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ వారి ఆదేశాల మేరకు ప్రతి నెల ఫ్యామిలీ డాక్టర్ విధానం లో ప్రతిభ కనబరిచిన వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ చే సత్కారం చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా జగన్నాధ రావు మాట్లా డుతూ పార్వతీపురం మన్యం జిల్లా నుండి ఈ నెల ప్రతిభ కనబరిచిన వారిలో వైద్యాధికారులు డా నవీన్, డా.ఐశ్వర్య లను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ వారు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ బీఎస్ కె కో ఆర్డినేటర్ భాస్కరరావు, డిప్యూటీ డిఎమ్‌హెచ్ ఓ.దుర్గాకల్యాణి, డిఐఒ జగన్మోహనరావు మరియు డాక్టర్ వినోద్ పాల్గొన్నారు.

24న నియోజకవర్గ స్థాయి క్రీడా ఎంపికలు

విశాలాంధ్ర - బెలగాం : ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి పేరున రూ. 50 లక్షల నగదు బహుమతి క్రీడా విజేతలకు ఇవ్వబడునని, ఈ క్రీడా పోటీలు నాలుగు దశలలో నిర్వహించ బడునని, రాష్ట్ర స్థాయిలో కబడ్డీ, వాలీ బాల్ (స్త్రీ పురుషులకు), క్రికెట్ (పురుషులకు) పోటీలను నియోజకవర్గ, జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయిలలో (నాలుగు దశలలో) నిర్వహించబడునని పార్వతీపురం మన్యం జిల్లా ముఖ్య క్రీడా శిక్షకులు ఎస్. వెంకటేశ్వరరావు తెలిపారు.

లక్ష్యాలను చేరుకోవాలి : కలెక్టర్ నిశాంత్‌కుమార్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పథకాలను సకాలంలో పూర్తి చేయుటకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో అమలుజరుగుచున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. హౌసింగు పై సమీక్ష నిర్వహిస్తూ లే అవుట్లలో పనులు పూర్తి చేయాలన్నారు. గ్రౌండింగు పూర్తిచేయాలని తెలిపారు. భూసేకరణకు సంబంధించిన ఫైల్స్ వెంటనే పంపించాలన్నారు. అధికారులు ప్రతిరోజు లే అవుట్ లు పరిశీలించి పనులు పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బిల్స్ వెంటనే సబ్మిట్ చెయ్యాలని తెలిపారు. ప్రాధాన్యత భవనాలు, జలజీవన్ మిషన్ పనులు పూర్తిచేసి బిల్స్ సబ్మిట్ చెయ్యాలన్నారు. నాడు - నేడు పనులు పూర్తిచేయాలని, పాఠశాలలలో రిపేర్లకొరకు స్కూలు మెయింటెన్స్ ఫండ్ యివ్వడం జరుగుతుందని దానినుండి ఖర్చుచేసి పాఠశాలలలో చిన్నచిన్న రిపేర్లు చేసి మౌలిక సదుపాయాలలో యిబ్బందులు లేకుండా చూడాలన్నారు. జిల్లాలో 190 పాఠశాలలలకు, 92 అంగన్ వాడి కేంద్రాలకు, ఎనిమిది జూనియర్ కళాశాలలకు ప్రహారీ గోడలు నిర్మించుటకు ప్రభుత్వం అనుమతులు యిచ్చిందని, వాటికి సంబంధించి ప్రతిపాదనలు పంపించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణకు సంబంధించి ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన నూతన సేకరణ విధానంలో దాన్యం సేకరణ జరగాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణా జి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

మిగులు డబ్బులు కార్మికుల పీఎఫ్ ఖాతాకు జమచేయాలి

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని లచ్చయ్యపేట ఎన్‌సిఎస్ చక్కెర కర్మాగారంలో రైతుల చెరకు బకాయిలు 16 కోట్ల 84 లక్షల 88 వేల 385 రూపాయలు పూర్తిగా చెల్లింపు చేయడంతో మిగిలిన డబ్బులను కార్మికుల పిఎఫ్ కోసం కేటాయించాలని ఏఐటియుసి అనుబంధ సంస్థ, శ్రీరామా షుగర్స్ మిల్లు లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చెలికాని వెంకటగోపాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడారు. రైతుల బకాయిల డబ్బులను చెల్లింపు చేయగా మిగిలిన డబ్బులు బొబ్బిలి షుగర్ కేన్ ఏసిసి, సీతానగరం తహశీల్దార్ ఉమ్మడి ఖాతాలో 3 కోట్ల 20 లక్షల 11 వేల రూపాయలు ప్రస్తుతం ఉన్నాయి. ఈ డబ్బులు తీసివేయగా 2కోట్ల 22లక్షల రూపాయలు సీతానగరం స్టేట్ బ్యాంకులో ఉంది. దీంతో ఆడబ్బులు కార్మికుల పిఎఫ్‌కు కేటాయిస్తే కొంతమంది కార్మికులకు పించన్ వస్తుందని గోపాల కృష్ణ చెప్పారు. జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు మిగులుడబ్బులు ఎవరకు ఇవ్వాలని ఉత్తర్వులు జారీచేస్తే వారికి చెల్లింపుచేస్తామని సీతానగరం తహశీల్దార్, బొబ్బిలి షుగర్ కేన్ అధికారి విశాలాంధ్రకు చెప్పారు.

రైతు భరోసా కోసం ఆర్ఓఎఫ్ఆర్ రైతులకు స్పెషల్ గ్రీవెన్స్

విశాలాంధ్ర - పాచిపెంట : అర్హత ఉండి ఇంత వరకు రైతు భరోసా పొందని మరియు చనిపోయి నామిని వివరాలు ఇవ్వని ఆర్వైఎఫ్ఆర్ గిరిజన రైతులు అందరిని గ్రామ వ్యవసాయ సహాయకులు గురువారం ఆర్‌వైఎఫ్ఆర్ పట్టా ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ మరియు బ్యాంకు ఖాతా వివరములు తీసుకుని వ్యవసాయ కార్యాలయానికి తీసుకురావాలని వ్యవసాయ అధికారి కే.తిరుపతిరావు అన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ వ్యవ సాయ సహాయకుల సమావేశంలో మాట్లాడుతూ నవంబర్ నెల చివరిలో ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేస్తుందని అర్హత ఉండి రైతు భరోసా పొందని రైతుల కోసం మరియొక అవకాశం ఇచ్చిందని కావున వీఏఏలు అందరూ ఆర్ వైఎఫ్ఆర్ గిరిజన రైతులను పూర్తి వివరాలతో తీసుకుని వస్తే రెవెన్యూ డిపార్ట్మెంట్ వారి సహకారంతో గిరి పోర్టల్‌లో సంబంధిత వివరాలను నేరుగా నమోదు చేయించవచ్చని చనిపోయిన రైతుల నామినీలను కూడా నమోదు చేయించవచ్చని తద్వారా వారంతా రైతు భరోసాకు అర్హత పొందుతారని తెలిపారు.

పిల్లల నడవడికలో తల్లిదండ్రులు పాత్ర

విశాలాంధ్ర - సాలూరు టౌన్ : పిల్లల నడవిడికలో తల్లిదండ్రులు గుర్తుకు రావాలని కరస్పాండెంట్ కోడూరు సాయి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం సాలూరు శ్రీవేంకట విద్యాగిరి పాఠశాల ఆవరణలో 'పిల్లల నడవిడికలో తల్లిదండ్రుల పాత్ర 'అనే అంశం పై పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కోడూరు సాయి శ్రీనివాసరావు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు సమాజం లో అనేక ఘోరాలు, అఘాత్యాలు, మానభంగాలు చిన్న పిల్లలపై కూడ నిత్యం జరుగుతూనే ఉన్నాయి.. ఇలా జరగటానికి కారణం పిల్లల పెంపకం లో తగు జాగ్రత్త లు తీసుకోకపోవటమే.నాడు ఉమ్మడి కుటుంబాలు, అలాగే సంతానం కూడా ఎక్కువే అయినా పెద్దల పర్యవేక్షణ ఉండేది. తాత, బామ్మ ల ఆదరణ ఉండేది నీతి కథలు ఉండేవి. ఇప్పుడు అవి లేవు. నాడు స్కూల్ ల్లో టీచర్స్ అంటే అటు తల్లిదండ్రులకు గౌరవ. పిల్లలకు భయభక్తులు ఉండేవి. శిక్షలు కూడా కఠినం గా ఉండేవి.. నేడు ఆ పరిస్థితులు లేవు... పిల్లలు సెల్‌కి అలవాటు పడి చదువును నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఫిజియోథెరపీ

విశాలాంధ్ర - సీతానగరం : స్థానిక ఎం ఆర్ సి లో అంగ వికలాంగ విద్యార్థులకు నందు ఫిజియోథెరఫీ శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈక్యాంపులో 11 మంది అవసరమైన ప్రత్యేక అవసరాల పిల్లలకు శారీరక వ్యాయామ చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి జి.సూరిదేముడు, రీసోర్స్ ఉపాధ్యాయులు పి.కృష్ణ మోహనరావు, ఫిజియోథెరపీ డాక్టర్ జి.అజయ్ కుమార్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రూ.1123 కోట్లతో ఇంటింటికీ త్రాగునీరు

- డిసెంబర్ 21 న గృహ ప్రవేశాలకు సన్నద్ధం కావాలి
- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు - రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర - విజయనగరం : రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబరు 21 న జగనన్న కాలనీల గృహ ప్రవేశాలు జరగాలన్న ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా జిల్లాలో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అధికారులకు ఆదేశించారు. జగనన్న కాలనీలకు విద్యుత్ సౌకర్యం కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. జెడ్‌పి ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. వివిధ శాఖల పనితీరును సమీక్షించడంతో పాటు అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఎంఎల్ఏలు, జెడ్‌పిటిసి, ఎంపిపిలు సమావేశంలో లేవనెత్తిన ప్రజా సమస్యలను నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

రూ.1123.84 కోట్లతో ప్రతీ ఇంటికీ త్రాగునీరు

జెడ్‌పి సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం, ధాన్యం కొనుగోలు, గృహనిర్మాణం, విద్యుత్, గ్రామీణ ఉపాధిహామీ పథకం, వైద్యారోగ్యం తదితర అంశాలపై చర్చించారు. ముందుగా జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో జలజీవన్ మిషన్ పథకం క్రింద సుమారు రూ.1123 కోట్ల వ్యయంతో ఇంటింటికీ త్రాగునీటి సరఫరాకు కృషి చేయడం జరుగుతోందని చెప్పారు. సంతృప్త స్థాయిలో రెండు దశల్లో ఈ పనులు చేపడుతున్నారని, ఇప్పటికే మొదటి దశ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 5,15,337 ఇళ్లకు, సుమారు రూ.1123.84కోట్ల రూపాయలతో ఈ పనులను చేపట్టి, ప్రతీ ఇంటికీ సురక్షిత త్రాగునీటిని అందించే కృషి జరుగుతోందన్నారు. మంత్రి బొత్స మాట్లాడుతూ, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకాన్ని నిబద్దత, అంకితభావంతో, త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రజాప్రతినిధులంతా ఈ పథకంపై దృష్టి సారించాలని కోరారు. దీనికోసం ప్రత్యేకంగా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాలను నిర్వహించాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీల్లోని ఇళ్లకు కూడా కుళాయిలు వేయడం జరుగుతుందని తెలిపారు.

పారదృకంగా ధాన్యం కొనుగోలు

ఈ ఏడాది ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపడుతున్నట్లు, మంత్రి బొత్స, జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసరావు చెప్పారు. ధాన్యం సేకరణలో దళారులు, మిల్లర్ల ప్రమేయం ఉండదని, ఆర్ బి కె ల్లో ధాన్య సేకరణ జరుగుతుందన్నారు. ఆర్ బి కె లనుంచి మిల్లులకు ధాన్యం పంపేసమయంలో రవాణా ఖర్చుల చెల్లింపుపై చర్చ జరిగింది. ట్రాన్స్ పోర్ట్‌కు ఏజన్సీలను ఏర్పాటు చేయడం జరుగుతోందని, అటువంటి అవకాశం లేని సందర్భంలో రైతులు రవాణాకు ఏర్పాట్లు చేసుకుంటే చెల్లింపులు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 5 లక్షల టన్నుల ధాన్యం పండే అవకాశం ఉందని, దీనిలో 4.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. గోనె సంచులకు కొరత రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

తీరు మారాలి ..

గ్రామాల్లో విద్యుత్ సమస్యలపై ఎనర్జీ అసిస్టెంట్లు స్పందించడం లేదని, తమకు సంబంధం లేదనే ధోరణిలో వ్యవహరిస్తున్నారని పలువురు ప్రజా ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కార బాధ్యత ఎనర్జీ అసిస్టెంట్లదేనని మంత్రి చెప్పారు. కొత్తగా వీధి లైట్ల ఏర్పాటు, మరమ్మతులు, విద్యుత్ స్థంభాలను వేయించే బాధ్యత కూడా వీరిదేనని స్పష్టం చేశారు. ఈ మేరకు మరోసారి క్రిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని, ఉన్నతాధికారులకు సూచించారు. గృహప్రవేశాలు జరిగే సమయానికి, పూర్తి అయిన ఇళ్లకు విద్యుత్ కనక్షన్లు ఇవ్వాలని మంత్రి ఆదేశించారు.

ఉపాధిహామీ ద్వారా సాగునీటి కాలువల పనులు

గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద ఈ ఏడాది సాగునీటి కాలువల మరమ్మతు పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి చెప్పారు. కాలువల్లో పూడికతీత పనులు, తుప్పలు తొలగించే పనులను నిర్వహించాలని సూచించారు. ఈ మేరకు విజయనగరం జిల్లాలో 145 పనులను, పార్వతీపురం జిల్లాలో 85 పనులను గుర్తించడం జరిగిందన్నారు. ఈ పనుల ద్వారా ఒక్క విజయనగరం జిల్లాలోనే సుమారు 42వేల పనిదినాలను సృష్టించడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటివరకు జరిగిన ఉపాధి పనులకు సంబంధించి, బిల్లులన్నీ సిద్ధం చేసి ఉంచాలని మంత్రి సూచించారు. జెడ్‌పి ఛైర్మన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకొని, అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడం జరుగుతోందని స్పష్టం చేశారు. పనిభారాన్ని తగ్గించేందుకు, టెక్నికల్ అసిస్టెంట్లను రేషనలైజ్ చేయాలని సూచించారు. గడప గడపకు కార్యక్రమంలో భాగంగా గుర్తించిన సమస్యల పరిష్కారానికి, త్వరగా పనులు నిర్వహించాలని సూచించారు.

భోగాపురంలో ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుకు కృషి

కొత్తవలస పిహెచ్‌సి స్టాఫ్ నర్స్ విధులకు గైర్‌హాజరు అయిన విషయంపై సభలో చర్చ జరిగింది. విచారణ చేసి, ఆమెను సస్పెండ్ చేయాలని మంత్రి బొత్స ఆదేశించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ సేవల ద్వారా, గ్రామీణ ప్రాంతాలకు వైద్య సేవలు చేరువ అయ్యాయని మంత్రి అన్నారు. ఒక సచివాలయం పరిధిలో ఉన్న రెండో గ్రామానికి కూడా వైద్య సేవలు అందించాలని సభ్యులు కోరగా, దీనిపై రాష్ట్రస్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. భోగాపురంలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు మరోసారి ప్రతిపాదనలు పంపించాలని, రాష్ట్రస్థాయి అధికారులతో తాను మాట్లాడి, మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

వేపాడకు బస్సు సౌకర్యం

వేపాడ మండల కేంద్రానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని, సభ్యుల విజ్ఞప్తి మేరకు, ఆర్‌టిసి అధికారులను మంత్రి బొత్స ఆదేశించారు. విజయనగరం నుంచి ఒక బస్సు, విశాఖ పట్నం నుంచి అదనంగా మరో బస్సును వేపాడకు వేయాలన్నారు. గరుగుబిల్లి నైట్‌హాల్టు బస్సు ప్రతిపాదనను పరిశీలించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు హరిత రాయబారులకు 15వ ఆర్థిక సంఘం నిధులనుంచే జీతాలను చెల్లించాలని మంత్రి స్పష్టం చేశారు. పంచాయితీలు ఆదాయాన్ని పెంచుకొనేందుకు కృషి చేయాలని సూచించారు. పార్వతీపురంలో కేంద్ర గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయదానికి తగిన స్థలాన్ని చూడాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, మన్యం జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి, ఎంఎల్‌సిలు డాక్టర్ పి సురేష్‌బాబు, ఇందుకూరి రఘురాజు, పాకలపాటి రఘువర్మ, ఎంఎల్ఏలు బొత్స అప్పలనరసయ్య, శంబంగి వెంకట చినప్పలనాయుడు, అలజంగి జోగారావు, కడుబండి శ్రీనివాసరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జెడ్‌పి సిఇఓ ఎం.అశోక్‌కుమార్, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, జెడ్‌పి డిప్యూటీ ఛైర్మన్లు, సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

థర్డ్ ఐ టెక్నో సొల్యూషన్స్‌తో సెంచూరియన్ అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర - నెల్లిమర్ల : న్యూ ఢిల్లీకి చెందిన థర్డ్ ఐ టెక్నో సొల్యూషన్స్ తో సెంచూరియన్ విశ్వ విద్యాలయం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. మంగళవారం సెంచూరియన్ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు, థర్డ్ ఐ టెక్నో సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ నీరజ్ కుమార్ మధ్య వర్చువల్ విధానంలో ఈ ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ ఈ ఒప్పందం వల్ల బీఎస్సీ ఫోరెన్సిక్ విద్యాభ్యాసం చేస్తొన్న విద్యార్థులు ప్రాజెక్టు వర్కు, ఇంటర్న్ షిప్, పరిశోధన, ఉపాధి అవకాశాలు పొందడానికి దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎస్వీ రమణారావు, పారా మెడికల్ డీన్ డాక్టర్ ఎం.లక్ష్మీనరసింహాచార్యులు, డీన్ కృష్ణమూర్తి, విలాస్ చవాన్, విభాగాధిపతి ప్రవల్లిక, భువనేశ్వర్ క్యాంపస్ విభాగాధిపతి డాక్టర్ నాగ, థర్డ్ ఐ ప్రతినిధులు పి.కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో మంగళవారం తాసిల్దార్ డీ. రాజేశ్వర్రావు ఆధ్వర్యంలో ఎస్ వీఈఈపీ కార్య క్రమాల్లో భాగంగా శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజీ నందు విద్యార్థి విద్యార్థులకు క్విజ్ మరియు డిబేట్ పోటీలను నిర్వహించి తదుపరి గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్య క్రమంలో తహశీల్దారు మాట్లాడుతూ ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను వివరించి ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా విద్యార్థినీ విద్యార్థులు చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులకు పదోన్నతి ఉత్తర్వులు అందజేత

విశాలాంధ్ర - వేపాడ : జిల్లా సెంట్రల్ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన పదోన్నతి ఉత్తర్వులను ఉద్యోగులకు అందజేయడం జరిగిందని డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చిన రాము నాయుడు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అసిస్టెంట్ మేనేజర్స్ నుండి మేనేజర్లుగా పదోన్నతి పొందిన పి.శ్రీలత, బి.అచ్యుతరావు, జి.చంద్రమోహన్ నాయుడు, వి పద్మకుమారి, వీఎం కృష్ణారావు తదితరులకు ప్రభుత్వ ఉత్తర్వులు అందజేయడం జరిగిందన్నారు. అలాగే స్టాఫ్ అసిస్టెంట్స్ గా పని చేస్తున్న ఉద్యోగులకు అసిస్టెంట్ మేనేజర్లు గా ఎన్ సాయి సౌజన్య, ఇ నారాయణరావు, ఎస్ శ్రీనివాసరావు, ఎస్ జీ ప్రసన్న రాణి, బి భాస్కరరావు తదితరులకు కూడా పదోన్నతి ఉత్తర్వులు అందజేయడం జరిగిందని డీసీసీబీ చైర్మన్ వే చలపు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఈఓ జనార్ధన్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.
లిసోంపురంలో విద్యార్థులకు కంటి పరీక్షలు.

ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 115 మంది విద్యార్థులకు కంటిపరిక్షలు జరిపారు. బొద్దాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ సిహెచ్ ఈశ్వరరావు 115 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు జరిపి కళ్ళ జోళ్లు అవసరమైన పిల్లలను గుర్తించి జిల్లా అందత్వ నివారణా సంస్థ వారిచే ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త హీనత లేకుండా చూసుకోవడం ఆకు కూరలు ఎక్కువగా తినడం , విటమిన్ ఎక్కువుగా ఉన్న ఆహారపదార్థాలను తీసుకోవడం, నిరంతరం వ్యాయామం చేయడం వల్ల కంటి చూపు మెరుగు పడుతుందనీ ఆయన విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో హైస్కూలు హెచ్ ఎం బాల భాస్కరరావు, ఉపాధ్యాయులు రవి, శ్రీనివాసరావు, సచివాలయం ఏ.ఎన్.ఎం. స్వప్న కుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

24న జిల్లా స్థాయి యువజనోత్సవాలు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యములో 2022-23 సంవత్సరమునకు యువజనోత్సవాలు ఈ నెల 24వ తేదీన శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజి, పార్వతీపురం నందు నిర్వహించబడునని సెట్విజ్ ముఖ్య నిర్వహణాధికారి బి. రామానందం తెలిపారు.ఈ ఉత్సవాలలో భాగంగా వివిధ అంశాలలో సాంస్కృతిక పోటీలు, 15 నుండి 29 సం?ల వయస్సు కలిగిన యువతీ యువకులకు నిర్వహించబడునన్నారు. జానపదనృత్యాలు, గీతాలు, ఏక పాత్రాభినయనం, సాంప్రదాయగాత్రం, క్లాసికల్ వాయిద్యాలు, గిటార్, సాంప్రదాయనృత్యం, వకృత్వపోటీలు, గీతం, నృత్యం, మిమిక్రీ, చిత్రలేఖనం, క్విజ్, శిల్పకళ ఫ్యాన్సీ డ్రెస్, కళాకారులు, సాహసకృత్యాలు తదితర పోటీ అంశములలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఆశక్తి గల యువత పూర్తి చేసిన దరఖాస్తులను యువజన సంక్షేమాధికారి/సి.ఇ.ఒ., సెట్విజ్, పార్వతీపురం మన్యం వారికి 23తేదీలోగా వాట్సాప్ నెంబరు 8247554334 కు వాట్సాప్ లేదా లేదా మెయిల్ ద్వారా గాని పంపించవలెనని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానం పొందిన వార్దు రాష్ట్ర స్థాయి పోటీలలో తప్పనిసరిగా పాల్గొనవలెనని, రాష్ట్ర స్థాయి ప్రథమద్వితీయతృతీయ విజేతలు జాతీయ స్థాయి పోటీలలో తప్పనిసరిగా పాల్గొనవలసి ఉంటుదని తెలిపారు. రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నవారికి టి.ఎ., డి.ఎ. వసతి సౌకర్యములు ఉచితంగా కల్పించబడునన్నారు.

పోటీలలో పాల్గొను అభ్యర్థులు జిల్లా స్థాయి పోటీలకు తమ స్వంత ఖర్చులతో పాల్గొనవలెనని, స్వంత బ్యానర్ మరియు గ్రూపు అనుమతించబడవని తెలిపారు. పోటీలలో పాల్గొను వారు అవసరమైన అంశములలో ప్రక్క వాయిద్యాలు/సహాయకారులు ఎవరివి వారే ఏర్పాటు చేసుకొనవలెను. జానపద నృత్యాలకి సంబంధించి రికార్డింగ్ పరికరాలతో కూడినవి అనుమ తించబడవు. లైవ్ ఆర్కెస్ట్రా లేక పాడిన వారిని ఏర్పాటు చేసుకోవాలి. గత మూడు సంవత్సరములలో జాతీయ స్థాయిలో పాల్గొనిన వారు, ఈ పోటీలలో పాల్గొనుటకు అర్హులు కాదు. భారత దేశ సంస్కృతి, సాంప్రదాయాలను, దేశభక్తి ఇనుమడిం పబడిన విషయాలపైనే పోటీలో ప్రదర్శింపవలెను. సినిమా పాటలు అనుమతించబడవు.జాతీయ స్థాయి వకృత్వ పోటీలో పాల్గొనేవారు ఇంగ్లీషు/హిందీలో మాత్రమే పాల్గొనవల సియుండును. ఏకాంకిక నాటికలో పాల్గొనే బృంద సభ్యులు ఇంగ్లీషు/హిందీలో మాత్రమే పాల్గొనవలసియుండును. న్యాయ నిర్ణేతలు రిథమ్, కొరియోగ్రఫీ, కాస్ట్యూమ్స్, మేకప్, సెట్స్ మొదలగు అంశాలన్ని పరిగణలోకి తీసుకొని విజేతలను ప్రకటిస్తారని, ప్రతీ అంశములో అధికారులచే నియమించబడిన న్యాయ నిర్ణేతలదే తుది నిర్ణయమని తెలిపారు. జిల్లాలోని ఉత్సాహవంతులైన, ఆసక్తి గల యువత పెద్ద సంఖ్యలో యువజనోత్సవ పోటీలలో పాల్గొని, వారిలోని అంతర్లీనంగాయున్న కళా ప్రతిభను ప్రదర్శించి, రాష్ట్ర /జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని, జిల్లా కీర్తిని ఇనుమ డింప చేయుటకు సంస్కృతి వారధులుగా నిలిచి తద్వారా జాతీయ సమైక్యతను పెంపొంది ంచుటకు కృషి చేయుటకు ఈ అవకాశమును వినియోగించు కోవాలన్నారు. ఇతర వివరములకు కార్యాలయపు పని వేళలలో ఫోన్: 8247554334ను సంప్రదించవలెను. రాష్ట్ర స్థాయి పోటీలు డిసెంబరు, 2022 విజయవాడ నందు మరియు జాతీయ స్థాయి పోటీలు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జనవరి 2023లో జరుగు జాతీయ యువజన వారోత్సవాలలో భాగంగా నిర్వహించబడునని ఆయన తెలియజేసారు.

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కమిటీ మంగళవారం ఏర్పాటు జరిగింది. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా విస్తృత సమా వేశం పార్వతీపురంలోని ఏ.ఐ.కె.ఎం.ఎస్ ఆఫీసులో నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రముఖ రచయిత, కళా కారుడు, అరుణోదయ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ నన్నుశెట్టి రాజశేఖర్ పాల్గొని అరుణోదయ లక్ష్యాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు దేశంలో మనువాద ఫాసిజమ్ విజృంభించి అన్ని వ్యవస్థలను ధ్వంసం చేస్తున్న స్థితిలో సాంస్కృతిక రంగం బాధ్యత మరింత పెరిగిందని చెప్పారు. కేంద్రంలోని ఆరెస్సెస్-బిజెపి ప్రభుత్వం దేశాన్ని మధ్యయుగాల్లోకి తీసుకెళ్లేందుకు అన్ని వ్యవస్థలను మనువాద భావజాలంతో నింపి వేస్తున్నదని, కుహనా దేశభక్తి, జాతీయతలను ప్రచారం చేస్తూ మైనారిటీ వర్గాలపై దాడి చేస్తున్నదని విమర్శించారు. ప్రజాస్వామిక, లౌకిక విలువలను ధ్వంసం చేస్తున్నదని, దేశంలో ఫాసిజాన్ని నెలకొల్పి, ప్రశ్నించేవారిని అణచివేస్తూ దేశ సంపదను కార్పొరేట్ వర్గాలకు అప్పజెప్పాడానికి పూనుకున్నదని చెప్పారు. ఇటువంటి పరిస్థితుల్లో అరుణోదయ వంటి సాంస్కృతిక సంస్థల అవసరం చాలా ఉన్నదని, మనువాద ఫాసిజం, సామ్రాజ్యవాద విష సంస్కృతులకు వ్యతిరేకంగా నిజమైన ప్రజా సంస్కృతిని పెంపొందిస్తూ, ప్రజాకళలు, ప్రజా సాహిత్యాలకు మరింత పదును పెట్టి కార్యాచరణకు పూనుకోవాలని అన్నారు. అనంతరం పార్వతీపురం మన్యం జిల్లా శాఖ నూతన కమిటీ ఏర్పడింది. జిల్లా అధ్యక్షులుగా పిల్లా లక్ష్మణరావు, కార్యదర్శిగా ఎస్.జయలక్ష్మి, కోశాధికారిగా వి.రామ్మూర్తితో పాటు మరో ఆరుగురుతో మొత్తం 9 మందితో జిల్లా కమిటీ ఏర్పడింది.

పసుకుడిలో 'గడప గడపకు - మన ప్రభుత్వం'

విశాలాంధ్ర - భామిని : మండలం, బురుజోల గ్రామ సచివాలయం, పసుకుడి గ్రామ పంచాయతీ పరిధిలో పసుకుడి, కొత్త పసుకుడి, సింగిడి గ్రామాలలో సర్పంచ్ బెవర భార్గవ నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యురాలు విశ్వాసరాయి. కళావతి పాల్గొని గ్రామాల్లో ఉన్న ప్రతీ గడపకు వెళ్లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ అభివృద్ధి గురించి వివరిస్తూ..గ్రామాల్లో ప్రజలకు వున్న సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి తన దృష్టికి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే ప్రభుత్వ అధికారులుతో మాట్లాడి పరిష్కరించారు. పసుకుడి గ్రామ పంచాయతీలో నాడు - నేడు కార్యక్రమంలో భాగంగా స్కూల్ నీ ఏవిధంగా తీర్చిదిద్దారు. పసుకుడి గ్రామంలో వున్న మండల పరిషత్ ప్రాధిమికోన్నత పాఠశాలను ఆమె సందర్శించి..విద్యార్థులతో కాసేపు ముచ్చటించి స్కూల్ లో మధ్యాహ్నం భోజన సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ అప్పారావు, ఎం.అర్. ఐ రాంబాబు, పార్టీ నాయకులు తోట సింహాచలం, బొనగడ్డి ధర్మారావు, కొత్తకోట చంద్రశేఖర్, మేదిబోయిన చలపతి, గెల్లంకి రమేష్, పాత్రుకొండ రాంబాబు, వలురౌతు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ కమిటీ పర్యటన

విశాలాంధ్ర - విజయనగరం : షెడ్యూల్డ్ కులాల సంక్షేమం పై ఏర్పాటైన రాష్ట్ర శాసనసభ కమిటీ నవంబర్ 28, 29, 30 తేదీల్లో జిల్లాలో పర్యటించనుంది. కమిటీ ఈ నెల 28న రాత్రి విజయనగరం చేరుకుంటుంది. 29న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖల రోస్టర్ రిజిస్టర్ లు తనిఖీ చేస్తుంది. 30న ఉదయం 10 గంటల నుంచి జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులతో ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్.సి.లకు రిజర్వేషన్ ల అమలు, షెడ్యూల్డ్ కులాల వారికి సంక్షేమ పథకాల అమలుపై కలెక్టర్ కార్యాలయంలో సమీక్షిస్తారు. 30న రాత్రి 7-30 గంటలకు విజయవాడ బయలుదేరి వెళ్లనున్నారు

ఏనుగులు, పులుల బారి నుండి కాపాడండి

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మన్యం జిల్లా లో ఏనుగులు, పులుల బారినుండి ప్రజలను, పసువులను, పంటలను కాపాడాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తాడంగి సాయిబాబు, పాలక రంజిత్ కుమార్ కోరారు. మంగళవారం ఈ సందర్భంగా సాయిబాబు రంజిత్ కుమార్ మాట్లాడుతూ. ఈరోజు వరకు ఏనుగుల సమస్యతో ప్రజలు పడరాని పాట్లు పడుతూ ఉంటే ఇప్పుడు వాటికి పులులు తోడవ్వడంతో ఏ క్షణం లో ఏం జరుగుతుందో అని ప్రజలు భయాందోళనలో ఉన్నారని తెలిపారు. ఏనుగులు, పులుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేసారు.

24న ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సు

విశాలాంధ్ర - బెలగాం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ (ఎపి ఎస్.ఎఫ్.సి) విజయనగరం బ్రాంచి ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన పారిశ్రామిక, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఎపి ఎస్.ఎఫ్.సి విజయనగరం బ్రాంచి మేనేజరు ఎస్. శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాలూరు శివాలయం వీధిలో గల శ్రీ సీతారామ ధర్మశాల మీటింగు హాలులో ఉదయం 11.30గం.కు ఈ సదస్సు జరుగుతుందని, కార్యక్రమానికి జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ఈ వ్యాపారస్తులు కార్యక్రమంలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - తెర్లాం : భాడంగి మండలంలో మంగళవారం ఉదయం 11.00 గంటలకు బాడంగి ఎస్ ఐ మరియు సిబ్బంది హెచ్ .పాల్తేరు సమీపం లో మద్యం అమ్ముతున్న చింతాడ వెంకయ్య, తండ్రి చిన్నయ్య, 60 సంవత్సరాలు, బాడంగి మండలం హెచ్.పాల్తేరు గ్రామం చెందిన వ్యక్తిని 10 మద్యం సీసాలుతో అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిం చడ మైనది అని బాండగి ఎస్ ఐ ఆర్.జయంతి తెలిపారు.

మండల విద్యాశాఖ అధికారి పల్లి జోగారావు పై విచారణ

డిప్యూటీ డిఇఓ బ్రహ్మాజీ

పాచిపెంట - విశాలాంధ్ర : మండల విద్యాశాఖ అధికారి పల్లి జోగారావు పై మంగళవారం వేరువేరుగా ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించినట్లు పార్వతిపురం మన్యం జిల్లా డిప్యూటీ డిఇఓ బ్రహ్మాజీ తెలిపారు. మండల కేంద్రమైన కేజీబీవీ పాఠశాల వద్ద మరియు మండల పరిషత్ కార్యాలయం వద్ద పలువురు ఉపాధ్యాయులను పిలిచి దర్యాప్తు చేసినట్లు ఆయన విలేకరులకు తెలిపారు. డిప్యూటీ డిఇఓ బ్రహ్మాజీ వివరాలు ప్రకారం పాచిపెంట మండల విద్యాశాఖ అధికారి పల్లి జోగారావు పై జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదులు రావడంతో దర్యాప్తు అధికారిగా ఆయనను నియమించినట్లు తెలిపారు. మండలంలోని పలు మహిళ ఉపాధ్యాయులను వేధిస్తున్నట్లు మరియు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు, స్టేజ్ వన్ నాడు నేడు పనుల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులో ఉన్నట్లు తెలిపారు. అలాగే పలువురు ఉపాధ్యాయులు వద్ద కూడా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులో ఉన్నాయని ఆయన విలేకరులకు తెలియజేశారు. పలువురు ఉపాధ్యాయులను దర్యాప్తు చేసిన నివేదికలను జిల్లా ఉన్నతాధికారులకు అందజేస్తామని డిప్యూటీ డీఈవో బ్రహ్మాజీ తెలిపారు.

ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి జగన్మోహన్రావు అన్నారు మంగళవారం మండలం లోని ,జమదాల గ్రామంలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ విధానం (ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్) ను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డి. ఐ. ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు పర్యవేక్షణ చేశారు. బందలుప్పి పిహెచ్‌సి వైద్యులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో రోగులకు చేపట్టినఆరోగ్య తనిఖీలను, అవస రమైన రక్త పరీక్షలు ను పరిశీలించి తగు చూసింది సలహాలను అందించారు స్థానికులకు ఈ కుటుంబ డాక్టర్ విధానం పై డాక్టర్ జగన్మోహన్ అవగాహన కల్పించి , ఆవశ్యకతను వివరించారు. అదేవిధంగా అనారోగ్య లక్షణాలు కు చెందిన వారికి గల సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. తదుపరి గ్రామంలో క్షేత్ర స్థాయి సందర్శనలను పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్రావు మాట్లాడుతూ ముఖ్యంగా కదలలేని స్థితి లో వున్న వారి గృహ సందర్శన చేసి ఆరోగ్య పర్యవేక్షణ చేయడం జరిగింది. వారి ఆరోగ్య స్థితి పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. తదుపరిపాటశాల ను సందర్శించి విద్యార్థులకు రక్తహీనత , సీజనల్ వ్యాధులు మొదలగు అంశాలపై డాక్టర్ జగన్మోహన్ ఆరోగ్య అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి భారతీ గారు, సూపర్ వైసర్ జయ గౌడ్ వైద్య సిబ్బంది ,104 సిబ్బంది ఆనందరావు, సంతోష్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

భూ రీ సర్వే ప్రక్రియ పగడ్బందీగా అమలు పరచాలి

విశాలాంధ్ర - మెంటాడ : త్వరలో చేపట్టనున్న భూ సర్వే ను అత్యంత పగడ్బందీగా నిర్వహించాలని మండల తహసిల్దార్ ఆదిబాబు అన్నారు. మంగళవారం మధ్యాహ్నం తాసిల్దార్ ఆదిబాబు అధ్యక్షతన గ్రామ, పంచాయితీ, డి ఎల్ వో లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఆదిబాబు, ఎంపీడీవో త్రివిక్రమ రావు, పంచాయతీ అధికారి వి. వి. రవికుమార్, వ్యవసాయ అధికారి గోకుల కృష్ణ, గృహ నిర్మాణ శాఖ ఏఈ డేవిడ్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. రీ సర్వే ప్రక్రియలు ఆయా శాఖ అధికారులు నిర్వర్తించవలసిన విధులు, తీసుకోవలసిన జాగ్రత్తలు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం కింద చేపడుతున్న రీ సర్వే, గ్రామ కంటాల రి సర్వే అత్యంత కీలకమైనదని అన్నారు. సర్వే జరిగినప్పుడు ఇంటి యజమానులు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. దీనికోసం వారం రోజులు ముందుగా సంబంధిత ఇంటి యజమానులకు నోటీసులు పంపించాలన్నారు. గ్రామసభలు నిర్వహించి అవగాహన కల్పించాలని అన్నారు. భూ యజమానులను పిలిపించి సర్వే హద్దులు గుర్తించాలని, లేనిపోని అపోహాలు లేకుండా సర్వేలను నిర్వహించాలని వారికి సూచించారు.రీ సర్వేలో పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శులు కీలకమని అన్నారు. ఈ అవగాహన సదస్సులో మండల సర్వేర్ రాజ్ కుమార్ నాయక్, పంచాయతీ కార్యదర్శులు, పిఎసిఎస్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వాముల పాల సేకరణ

విశాలాంధ్ర - రామభద్రపురం : మండలంలోని తారాపురం గ్రామానికి చెందిన 15 మంది శివ స్వాములు కార్తీక మాసం సందర్భంగా మంగళవారం పాలకవిడిలతో గ్రామంలో తిరుగుతూ భక్తులు వద్ద నుంచి పాలు సేకరించారు. శివనామస్మరణం చేసుకుంటూ తారాపురం గ్రామం నుంచి మండల కేంద్రంలో ఉన్న శివాలయమునకు కాలినడకన చేరుకొని శివలింగం నకు గురు స్వామి ఆధ్వర్యంలో శివ స్వాములు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తారాపురం గురు స్వామి కరణం వెంకటి స్వామి దుంప లీలయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

డోకిశీల ప్రాంతంలో పులి కలకలం

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మండలం లోని డోకిశీల పంచాయతీ బుచ్చింపేట గ్రామంలో పులి కలకలం రేపింది. సోమవారం రాత్రి బుచ్చింపేట గ్రామానికి చెందిన బలుసు శంకర్రావు మేకను పులి చంపింది. విషయం తెలుసుకున్న స అటవీ శాఖ అధికారులు, పశు వైద్య అధికారులు మంగళవారం సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. పాదముద్రలు పరిశీలించి నిర్ధారించిన తర్వాత ఈ ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు వెల్లడించారు. పులి దాడిలో మేక మృతి చెందినట్లు అనుమానిస్తున్న గ్రామస్తులు వ్యక్తం చేశారు. డోకిశీల పంచాయతీ గ్రామలుకు స్థానికంగా ఉన్న జాంతికొండ పై పులి సంచరిస్తున్నట్లు స్థానికుల అదే ఆందోళన చెందుతున్నారు చీకటి పడిన తర్వాత ఎవరు ఒంటరిగా తిరగకూడదని అవసరం మేరకే ఈ ప్రాంతంలో బయటికి వచ్చి పనులు చేయాలని తెలిపారు. పులి సంచరించే ప్రాంతం అటవీశాఖ అధికారులు పరిశీలించి జరుగుతుందని ఎవరు ఆందోళన చెందవలసిన పనిలేదని తెలిపారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలి

కలెక్టర్ ఎ.సూర్యకుమారి పిలుపు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (ఎస్డీజి) సాధించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి పిలుపునిచ్చారు. ఎస్.కోట మండలం, ముషిడిపల్లి పంచాయతీ చీడిపాలెం గిరిజన గ్రామంలో మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సూర్యకుమారి ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వలంటీర్లు పర్యటించి గర్భిణులు, బాలింతలు, చిన్నారుల వివరాలు, వారికి అందుతున్న పౌష్టికాహారం తదితర అంశా లను నమోదు చేసుకుంటున్నారా అని అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు, ఏ.ఎన్. ఎంలు, చిన్నారులను అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి అంటే పేదరికాన్ని నిర్మూలించడం, ఆకలి బాధలను నివారించి ఆహార భద్రతను కల్పించి, పోషకత్వాన్ని మెరుగుపర్చడం, ఆరోగ్య సంరక్షణ, జీవన ప్రమాణాలు పెంపు, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం సాధించి మహిళా సాధికారతను పెంపొందించడం, అందరికీ తాగునీటి వసతిని కల్పించడం, పారిశుద్ధ్యాన్ని పెంపొందించడం, అందరికీ అందుబాటులో ఉండే విధంగా చౌకగా సుస్థిర శక్తి వనరులు అందించడం, గౌరవప్రదమైన ఉపాధి, ఆర్థికవృద్ధి, పరిశ్రమలు, ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాలు, అసమానతల తొలగింపు, సుస్థిర నగరాలు, సమూహాలు వంటివని వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ సూర్యకళ, స్పెషల్ ఎస్డీసీ సుదర్శన దొర, తహశీల్దార్ డి.శ్రీనివాసరావు, ఎంపిడిఓ శేషుబాబు, ఈవోపీఆర్డీ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

రైతు భరోసా కేంద్రాలలో అవగాహన సదస్సులు

విశాలాంధ్ర - తెర్లాం : భాడంగి మండల వ్యవసాయాధికారి కే.శిరీష మండలములో గల అన్ని రైతు భరోసా కేంద్రాలలో ఈ అవగాహన కార్యక్రమాలు మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నారు. గూడెపు వలస రైతు భరోసా కేంద్రం లో ఏ ఓ కే. శిరీష అధ్యక్షతన వి ఏ ఏ సతీష్ కుమార్ గ్రామ పెద్దలు రైతులకి ధాన్యం కొనుగోలు మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతు భరోసా కేంద్రం లో సివిల్ సప్లయ్ డిపార్ట్మెంట్ వారు పిఏసిఎస్లు, వాలింటీర్లతో కలిపి ధాన్యము కొనుగోలు చేయటం జరుగుతుందని వాటికి పర్యవేక్షించి, ఈ పంట నమోదు -ఈ కే వై సి అయిన రైతుల కిషెడ్యూల్ ఇచ్చి ధాన్యము కొనుగోలు జరిగేలా ఆర్బికే సిబ్బంది చూస్తారని,దీనికి రైతులు, గ్రామ పెద్దలు సహాయకరించలని కోరారు. ధాన్యం నాణ్యతాప్రమాణాలు అనగా తేమ 17/%, కెళిలు, తక్కువ శ్రేణి గింజలు 6%, పురుగుపట్టిన, పరిపక్వం కానీ%ఖ% గింజలు 3%, రంగుమారిన గింజలు 5%, మట్టి,వ్యర్థ పదార్థాలు 1%, చెత్త,తాలు 1% కి మించి ఉండకుండా బాగా శుభ్రపరిచి ధాన్యం కొనుగోలు ఇవ్వాలని కోరారు. గోనెసంచులు, హమాలీ ఖర్చులు, ట్రాన్స్పోర్ట్ కూడా ప్రభుత్వం నార్ఫ్ ప్రకారం రైతుల ఖాతాలో వేయడం జరుగుతుంది అని తెలియజేశారు. మరియు ఈ- క్రాప్ చేసుకున్న రైతులకు ఫిజికల్ ఎక్నొలెడ్జ్మెంట్ రసిదు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈఓ పుష్ప లత, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర - బెలగాం : మోటార్ సైకిల్ అదుపుతప్పి క్రింద పడిపోవడంతో వ్యక్తికి గాయాలైన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సీతానగరం మండలం ఆర్. వెంకంపేట గ్రామానికి చెందిన బొండపల్లి ఉమా మహేష్ బొబ్బిలిలో ఉన్న మంగలి షాపుకు వెళ్లి తిరిగి పని ముగించుకొని రాత్రి ఇంటికి మోటార్ సైకిల్ పై వస్తుంటాడు అలాగే సోమవారం రాత్రి తన షాపు మూసివేసి ఆర్. వెంకంపేట మోటార్ సైకిల్ పై వస్తుండగా కాశీపేట గ్రామం పాలకేంద్రం సమీపంలో ఒక అబ్బాయి రోడ్డుపై బహిర్భూమికి కూర్చొని వుండటం గమనించక అతనిని తప్పించబోయి అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో మోటార్ సైకిల్ స్కిడ్ అయి అదుపుతప్పి రోడ్డుపై క్రింద పడిపోవడంతో ఉమా మహేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న అతని భార్య లలిత సంఘటన స్థలానికి చేరుకొని 108 ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

పాడి రైతులకు అండగా విశాఖ డెయిరీ

విశాలాంధ్ర - వేపాడ : - విశాఖ డెయిరీ ఎల్లవేళలా పాడి రైతులకు అండగా నిలుస్తుందని డెయిరీ సూపర్ వైజర్ఎంనాయుడు బాబుఅన్నారు. ని అరిగిపాలెం గ్రామంలో ఇటీవల గ్రామానికి చెందిన పాడి రైతులు గాలి అక్కులు, తొం దవరపు రమణ అనారోగ్య కారణాలతో మృతి చెందగా నామినిలైన గాలి దేముడమ్మ కు 20వేలు, తొండవరపు లక్ష్మి కి 20వేలు చొప్పున బీమా చెక్కులను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాడి రైతుతాత్కాలిక ప్రయోజనాల కోసంప్రైవేటు డెయిరీలకు పాలు పోసి నష్టపోరాదన్నారు . ఈ కార్యక్రమంలో పాలు పీఎస్ గుడిసి సన్యాసిరావు, హెల్పర్ దేముడు బాబు పాల్గొన్నారు.

200మంది క్రీడాకారులు ఎంపిక

విశాలాంధ్ర - కొత్తవలస : నియోజకవర్గ స్థాయిలో జరిగే ఎ.పి. సి.ఎమ్. ప్రైజ్ మనీ టోర్నమెంట్ కు 200 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా వాలీబాల్ అధ్యక్షుడు, నియోజకవర్గ గేమ్స్ ఇంచార్జ్ కె. కృష్ణంరాజు తెలిపారు. ముందుగా స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు క్రీడలను ప్రారంభించారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 28, 29 తేదీలలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారుల ఎంపికలో జిల్లా క్రీడా అధికారి పి.అప్పల నాయుడు, జిల్లా కబాడ్డి ఆర్గనైజింగ్ అసోషియేషన్ కార్యదర్శి పోస్టల్ శ్రీను, ఎస్.జి.పి.ఎస్. జిల్లా కార్యదర్శి ఎల్.వి. రమణ, వాలీబాల్ జాతీయ రిఫరీ ఎల్.జి.ఎన్. కుమార్, పి.డి.లు బి.లక్ష్మణ రావు, జి. రవికుమార్, చంద్ర శేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్.పి.పి. నీలంశెట్టి గోపమ్మ, ప్రగతి సంస్థల డైరెక్టర్ వి. శ్రీనివాస రావు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర, సీతానగరం:బుదవారం సీతానగరం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపీపీ బలగ రవణమ్మ అధ్యక్షతన ఉదయం 10.30గంటలకు జరుగుతుందని ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి తెలిపారు. అన్నిశాఖల అధికారులు హాజరు కావాలని కోరారు. ఎమ్మెల్యే జోగారావు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని చెప్పారు. ఈ సమావేశంలో అంచనా బడ్జెట్ ప్రతిపాదించి ఆమోదం చేయడం జరుగుతుందన్నారు.

ప్రతిభావంతులకు ప్రశంసా పత్రాలు అందజేత

విశాలాంధ్ర - పార్వతీపురం పార్వతీపురం/పార్వతీపురం టౌన్ : ఫ్యామిలీ డాక్టర్ విధానం లో ప్రతిభ కనబరిచిన వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ గారు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేసి, సత్కరించడం జరిగింది.ఫ్యామిలీ డాక్టర్ విధానం ప్రారంభమై నెల పూర్తైన సందర్భంగా రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ వారి ఆదేశాల మేరకు ప్రతి నెల ఫ్యామిలీ డాక్టర్ విధానం లో ప్రతిభ కనబరిచిన ఐదుగురు వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ గారిచే సత్కారం చేయడం జరుగుతుందని వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు తెలిపారు. ఈ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా నుండి ఈ నెల ప్రతిభ కనబరిచిన వారిలో వైద్యాధికారులు డా నవీన్, డా. ఐశ్వర్య పి హెచ్ సి డోకిశిల, డా. ప్రియాంక గరుగుబిల్లి , డా. ప్రభు తేజ చినమేరంగి, డా. అభిఘ్న బాగువలస రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ వారు ఎంపిక చేయడం జరిగింది. వీరిని కలెక్టరేట్ కార్యాలయంలో ఈ రోజు జిల్లా కలెక్టర్ గారు సత్కరించడం జరిగింది. ముఖ్యంగా ఈ ఫ్యామిలీ డాక్టర్ విధానంలో సాదారణ ఓ పి, గర్భిణీ లకు వైద్య సేవలు, ఫీవర్ సర్వే, రక్తహీనత పరీక్షలు, ఎన్సిడి సర్వే, దీర్ఘకాలిక రోగాలు, స్కూల్ సందర్శనలు మొదలగు అంశాల ప్రామాణికంగా చూడబడును. కార్యక్రమంలో జిల్లా ఆర్ బీఎస్ కె కో ఆర్డినేటర్ భాస్కరరావు , డిప్యూటీ డిఎమ్హెచ్ఓ దుర్గాకల్యాణి డిఐఒ జగన్మోహనరావు మరియు డాక్టర్ వినోద్ పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు స్టేషనరీ అందజేత

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని బూర్జ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన పదవీ విరమణ చేసిన సోషల్ టీచర్ రెడ్డి తిరుపతిరావు మాస్టారూ తన మనమడు ఆర్నాన్స్ జన్మదిన సందర్భంగా 269మంది విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, స్కెళ్లను హెచ్ ఎం సన్యాసి రావు చేతుల మీదుగా మంగళ వారం అందజేశారు. ప్రతీ ఏటా పాటశాలకు ఏదో ఒక సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కుటుంబ సభ్యులు, పాటశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం

జనసేన రాజకీయ వ్యవహారాల సలహా కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర - గంట్యాడ : తాటిపూడి సమీపాన ప్రైవేటు రిసార్ట్ లో మంగళ వారము జనసేన పార్టీ నాయకులు సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సమా వేశంలో జనసేన రాజకీయ వ్యవహారాల సలహా కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ముందుగా విలేకరుల సమా వేశము లో మాట్లాడారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కష్టపడి పని చేసే నాయ కులకు కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపుతో పెద్దపీట వేయడం జరుగు తుందన్నారు. విజయనగరం జిల్లా లో పలు సమస్యలు ఉన్నాయని నిరుద్యోగముతో యువత ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విజయనగరం జిల్లాలో జగనన్న కాలనీ చూసి ఇల్లు కట్టడంలో అవినీతి భూసే కరణలోను అవినీతి జరిగిందని ఆరో పించారు. విజయ నగరం జిల్లాలో జనసేన పార్టీ మంచిప్రణాళికతో ముందుకు వెళుతుందని 27వ తేదీ వరకు గ్రామ మండల నియోజకవర్గ స్థాయిలో ఇన్చార్జీలు నియమించి కమిటీలు వేయడం జరుగుతుందన్నారు ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి జనసేన పార్టీని రౌడీసేను పార్టీగా అనడం హాస్యా స్పదంగా ఉందన్నారు జన సేన చేసిన కార్యక్రమాలను చూసి ఓర్వలేక పోతు న్నారన్నారు.

రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్న రైతులకు ఒక్కొక్క రైతుకు లక్ష రూపాయలు చప్పునఐదు కోట్ల రూపాయలు పంపిణీ చేశారు అన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు పాలవలస యశస్విని రవికుమార్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

టీఎన్ఎస్ఎఫ్ అధ్వర్యంలో పోరుబాట

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని కొండగంగుబూడిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో టి.ఎన్.ఎస్.ఎఫ్ సభ్యులు ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల పోరుబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొండ గంగుబూడి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ సభ్యులు మాట్లాడుతూ వసతిగృహాల భవనాలు చాలా వరుకు శిథిలావస్థకు చేరుకొని,పెచ్చులు ఊడిపోయే స్థితిలో ఉండటాన్ని గమనించి ఇదేనా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమమని ఆవేదన వ్యక్తం చేసారు.శిథిలావస్థకు చేరిన వసతి గృహాల్లో విద్యార్థులు ఉండటానికి భయపడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వసతిగృహం భావన నిర్వహణ లేకపోవడంతో చాల వరుకు పడిపోయే స్థితికి చేరుకుందన్నారు. ఇలాంటి భవనంలో విద్యా ర్థులను ఎలా ఉంచుతున్నారని వార్డెన్ ను ప్రశ్నించారు. మరుగుదొడ్లు నిర్వహణ అధ్వానంగా ఉందని,కనీసం దీపాలు కూడా లేని స్థితి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే నియోజవర్గంలో లక్కవరపుకోట మండలంలోని ఎస్సీ ఎస్టీ బీసీ సాంఘిక సంక్షేమ వసతి గృహాలను కూడా సందర్శించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఈ నెల 30వరుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలోను సంక్షేమ హాస్టల్ పోరు బాట కొనసాగుతుందని,అన్ని వసతి గృహాలను సందర్శించి ఆయా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కారమయ్యే వరుకు పోరాడతామని పేర్కొన్నారు. టిఎన్ఎస్ఎఫ్ తో పాటు ఆయా శాఖల మంత్రులు పాల్గొంటే, సమస్యలను గుర్తించ వచ్చునని, ఇప్పటికైనా సంక్షేమ శాఖల మంత్రులు కళ్ళు తెరిచి సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థుల సమస్యలు పరిష్కరించి, మెస్ చార్జీలు పెంచాలని, శిథిల భవనాలను బాగు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు డెటటటక్కా ఈశ్వరరావు, విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు రత్న కాంత్, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు వాకాడ బాలు, ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి మోహన్ రాజు,వైస్ ప్రెసిడెంట్ గణేశ్, తెలుగు యువత మండల అధ్యక్షులు రాజేష్, ముమ్మలూరి సూర్య నారాయణ, కొండల రావు, వెంకటరావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

విశాలాంధ్ర - సీతంపేట : ఐటిడిఏ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల నుండి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొని గెలుపొందినటువంటి క్రీడాకారులకు ఐటీడీఏ గ్రీన్ ఫీల్డ్ స్టేడియం లో క్రీడాకారులకు, పిడిలు, పి ఈటిలకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు ఉపన్యాసాలు ఎంతో బాగా ఇచ్చారని వారందరినీ పిఓ నవ్య అభినందించి ప్రోత్సహించారు. ఉత్తమ క్రీడాకారులకు ఐటిడిఏ ద్వారా ప్రోత్సాహం అందిస్తామని, వారు జాతీయ స్థాయిలో రాణించే విధంగా శిక్షణలు ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఫీల్డ్ స్టేడియం ఇన్చార్జ్ జాకబ్ దయానందం, ఏఎమ్ఓ కోటిబాబు, సీఎం ఓ చిరంజీవులు, జీసిడిఓ రాములమ్మ, పిడీలు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే తెలుగుదేశం అజెండా

విశాలాంధ్ర - సీతంపేట : మండలం సోమ గండి పంచాయతీ లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బాదుడే, బాదుడు కార్యక్రమం ద్వారా టిడిపి పాలకొండ ఇన్ ఛార్జ్ నిమ్మక జయకృష్ణ పాల్గొని ప్రజా సంక్షేమమే తెలుగుదేశం పార్టీ అజెండా అని పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు తెలుగుదేశం పార్టీ ద్వార అందిస్తామని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. మంగళవారం కిరప గ్రామం, పెద్దగూడ, జన్నోడుగూడ, నన్నాయినాయుడు గూడ గ్రామాల్లో పర్యటించారు. ప్రస్తుత వైయస్సార్ ప్రభుత్వం నిత్యావసర సరుకులు ధరలు పెంపుదల, డీజిల్ పెట్రోల్ ధరలు పెంపుదల, నిరుద్యోగ సమస్య, ఉన్న ఊరిలో ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలసలు, పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓట్లుతో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి గద్దెదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సవర తోట ముఖలింగం, బిడ్డిక చంద్రావు పొచ్చయ్య, సోడంగా పాల్గొన్నారు.

ఏజెన్సీ సర్టిఫికెట్లు ఇవ్వాలి

విశాలాంధ్ర - సాలూరు టౌన్ : ఏజెన్సీ సర్టిఫికెట్ కోసం గిరిజన నిరుద్యోగ యువత తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన. మంగళవారం సాలూరు పట్టణం తాసిల్దార్ కార్యాలయం షెడ్యూల్ ఏరియా గ్రామాలు కు ఏజెన్సీ సర్టిఫికెట్లు ఇవ్వాలని గిరిజన నిరుద్యోగత యువత ఆందోళన చేపట్టారు.విషయానికి స్పందించి ఎమ్మార్వో రామస్వామి మీరు ఏదైతే దరఖాస్తు చేసుకున్నారో వాటిని పరిశీలించి పై అధికారికి నివేదిక పంపించి వారం రోజు గడువులో మీకు విషయాన్ని తెలియజేస్తానని గిరిజన నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చారు

డీఎస్పీని కలిసిన దళిత సంఘాల నాయకులు

విశాలాంధ్ర - పాలకొండ : డీఎస్పీ జీవీ కృష్ణారావు ను మంగళవారం దళిత సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్నిచ్చి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు బత్తిన మోహనరావు, సీనియర్ జర్నలిస్ట్ సబ్బ నానాజీలు డీఎస్పీతో మాట్లాడుతూ డివిజన్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ సమస్యల గూర్చి ప్రస్తావించారు. అలాగే దళిత, గిరిజన వాడలలో పరిస్థితులను అడిగితెలుసుకున్నారు. డీఎస్పీని కలిసిన వారిలో గురివిల్లి రవి, బోగి విశ్వేశ్వరరావు, పి. రమేష్, ఆనందపాల్, వెంకటరమణ, తదితరులు ఉన్నారు.

జగనన్న కాలనీపై జేసీ సమీక్ష

విశాలాంధ్ర - పాలకొండ : ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా జగనన్న కాలనీ, పాలకొండ పట్టణ పరిధిలో లుంబూరు గ్రామం వద్ద నిరుపేదలకు స్థలాలను కేటాయించి నిర్మాణాలు చేపట్టింది. దీనిపై పార్వతీపురం మన్యం జిల్లా జెసి ఒ. ఆనంద్ మంగళవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయ సమావేశ మందిరంలో హౌసింగ్ అర్బన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలో జగనన్న కాలనీ నిర్మాణాలు వేగవంతం చేయాలని, సకాలంలో బిల్లులు చెల్లించాలని, తాత్సర్యం చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈయనతోపాటు ఐటీడీఏ పీవో బి. నవ్య, స్థానిక సబ్ కలెక్టర్ నూరల్ కమర్, హౌసింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జనసేన రాష్ట్ర నాయకులు నాదెండ్ల మనోహర్ కు ఘనస్వాగతం

గజమాలతో సత్కరించిన నియోజకవర్గ నాయకులు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా భారీ కాన్వాయ్తో ఎస్.కోట చేరుకున్న జనసేన రాష్ట్ర నాయకులు నాదెండ్ల మనోహర్ ని ఎస్.కోట నియోజకవర్గ నాయకులు వబ్బిన సత్యనారాయణ, కొట్యాడ లోకాభిరామకోటి, చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షుడు రమణ, స్థానిక నాయకులు మోపాడ చిన్ని, పెనుమత్స సురేష్ రాజు తదితరులు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రత్యేక పర్యటన నిమిత్తం జిల్లాకు వచ్చానని, మరోదఫా వచ్చి కార్యకర్తలు, నాయకులను ప్రత్యేకంగా కలుస్తామని, జనసైనికులందరూ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కష్టపడి పనిచేయాలని సూచించారు.

నైతిక విలువలతో కూడిన జీవనం సాగించాలి

విశాలాంధ్ర - గజపతినగరం : విద్యార్థులు నైతిక విలువలతో కూడిన జీవనాన్ని సాగించాలని వైసీపీ యువజన నాయకులు లంక గణేష్ కోరారు. మంగళవారం మండలంలోని కింగువ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని తల్లిదండ్రులు పాఠశాలలను మంచి పేరు తీసుకురావాలని కోరారు. బాలికలు అల్లరి మూకలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు

జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశానికి తరలివెళ్ళిన అధికారులు, ప్రజాప్రతినిదులు

విశాలాంధ్ర - పార్వతీపురం : మంగళవారం విజయనగరం జిల్లా పరిషత్ లో జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంకు పార్వతీపురం మన్యంజిల్లా అధికారులు పెద్దఎత్తున హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆనంద్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట రావు, ఐటీడీఏ పిఓ విష్ణు చరణ్, జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో పాటు డిపిఆర్ఓరమేష్ కూడా పాల్గొన్నారు. రెండు జిల్లాలకు ఒకరే జిల్లా పరిషత్ ఛైర్మన్, ఒకటే జిల్లా పరిషత్ ఉండటంతో జిల్లాలోని అధికారులు, ఎమ్మెల్యేలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు వెళ్ళడం జరిగింది.

ప్రణాళికతో లక్ష్య సాధనకు కృషి చేయాలి

విశాలాంధ్ర - గజపతినగరం : విద్యార్థులు ప్రణాళికలతో లక్ష్యసాధనకు కృషి చేయాలని సీనియర్ వైద్యులు డాక్టర్ బి ఎస్ ఆర్ మూర్తి కోరారు. మంగళవారం గజపతినగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశం లో ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఏమి కావాలనుకుంటున్నారో నిర్ణయించుకొని ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ అలవర్చుకోవాలని అన్నారు మారుతున్న కాలానుగుణంగా విద్యను అభ్యసించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ వై అనిల్ ప్రకాష్ డాక్టర్ దుర్గాప్రసాద్ బెల్లాన లక్ష్మీ నరేన్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా రుద్రాభిషేకాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో వేంచేసి యున్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి మాస శివరాత్రి పర్వదినం సందర్భంగా మంగళవారం ఉదయం అన్నాభిషేకం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు జరిగాయి. ఆలయ ప్రధాన పురోహితులు అంపోలు నరసింహాచార్యులు నేతృత్వంలో శాస్త్రోక్తంగా రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ నారాయణం శ్రీనివాస్ మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక మాసంలో మహా శివునికి రుద్రాభిషేకం, అన్నాభిషేకం కార్యక్రమాలు ప్రతీ ఏడాది నిర్వహిస్తున్నమన్నారు.పట్టణంలోని వైష్ణవ వీధి, దాబాతోట, ఉల్లివీధి,సంతపేట, బొండాడ వీధి, మంగలి వీధి,కస్రల మార్కెట్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి అభిషేకంలో పాల్గొన్నారు.

నేడు రెడ్డివానివలసలో 'గడప గడపకు ప్రభుత్వం'

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని రామవరం గ్రామపంచాయతీలో రెడ్డివాని వలస గ్రామంలో బుదవారంనాడు గడప గడపకు మనప్రభుత్వ కార్యక్రమం ఎమ్మెల్యే అలజింగి జోగారావు ఆద్వర్యంలో జరుగుతుందని వైఎస్సార్సీపీ మండలపార్టీ అధ్యక్షుడు బొంగుచిట్టిరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు వైఎస్సార్సీపీ నాయకులు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జగనన్న క్రీడా బ్రోచర్లు విడుదల చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బొండపల్లి : జగనన్న క్రీడ బ్రోచర్లను గజపతినగరం ఎమ్మెల్యే అప్పల నరసయ్య మంగళవారం తన స్వగృహమందు విడుదల చేశారు. జగనన్న క్రీడా సంబరాల్లో భాగంగా నియోజకవర్గ స్థాయి కబడ్డీ వాలీబాల్ క్రికెట్ క్రీడల్లో ఈనెల 25వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలు కు బండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతాయని జిల్లా క్రీడాకారులు ఆధార్ కార్డు క్రికెట్ కిట్లు తో హైస్కూల్లో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి రమణ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ కార్యదర్శి సన్యాసినాయుడు నియోజకవర్గ ఇన్చార్జి గురు నాయుడు బాలకృష్ణ నాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా తెలుగుదేశం పార్టీ వనసమారాధన

- హాజరైన మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, నాయకులు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట మండలం, ఆలుగుబిల్లి గ్రామ సమీపంలోని గరికిపాటి లేఔట్లో టీడీపీ విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు రాయవరపు చంద్రశేఖర్ పర్యవేక్షణలో కార్తీక వనసమారాధన కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిధులుగా శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, సీనియర్ నాయకురాలు బీశెట్టి అరుణ, సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గిరిజనులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పార్వతీపురం మన్యం జిల్లా ఆధ్వర్యంలోగిరిజనలకు వృద్ధులకు చీరలు,దుప్పట్లు, స్వెటర్సు మరియు రెడీమేడ్ దుస్తులు వితరణ చేశారు. మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా "మంచిపల్లి శ్రీరాములు గారు ఆధ్వర్యంలో కొమరాడ మండలం ,బట్టి మగువలస గిరిజన గ్రామంలో నివసిస్తున్న వృద్ధులకు, మహిళలకు, చిన్నారులకు చీరలు, దుప్పట్లు, స్వెటర్సు మరియు రెడీమేడ్ దుస్తులు ను ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు బోటు రామకృష్ణ , తాడి రమేష్ (రిటైర్డ్ ఆర్మీ) మరియు మేదర వీధి జంక్షన్ లో గల స్పాట్ చాయ్ నందిగాన ముని సాయి అందజేశారు. ఈ సందర్భంగా డా "మంచిపల్లి శ్రీరాములు మాట్లాడుతూ పేదలకు గిరిజనలకు ఇండియన్ రెడ్ క్రాస్ ఎప్పుడు సహాయ సహకారములు అందజేస్తుంది అని తెలియజేస్తూ రెడీమేడ్ దుస్తులు అందజేసిన గాయత్రి రెడీ మేడ్ షాప్ యజమానికి చీరలు అందజేసి దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.